కమనీయం 'మల్లన్న' కల్యాణం

ఉత్సవ మూర్తులను కల్యాణ మండపానికి తీసుకువస్తున్న భక్తులు

ఓదెల, మార్చి 6: ఓదెలలో భ్రమరాంబ మల్లికార్జునస్వాముల కల్యాణోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేదపండితుల మంత్రోచ్చారణలు, భక్తుల కోలాహలం నడుమ మల్లికార్జునస్వామి కల్యాణం కనుల పండువగా సాగింది. స్వామి వారి కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు ప్రజాప్రతినిధులు, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చారు. ఉదయం దృష్టికుంభం, బలిహరణ విధి, గణపతిపూజ, రక్షాబంధనం, అంకురార్పణ, ధ్వజరోహణ, శివయాగ మంటప స్థాపన రుద్రహవనం తదితర పూజా కార్యక్రమాలు కొనసాగాయి. 10.30 గంటలకు స్వామి వారి కల్యాణం వైభవంగా ప్రారంభమైంది. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులందరికీ ఆలయం తరపున ప్రసాదం, కండువాలు, కనుములు పంపిణీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ పాలకవర్గం, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, పావని, ఆలయ కమిటీ చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ ఆళ్ల రాజిరెడ్డి, ఎంపీటీసీ బోడకుంట లక్ష్మి-చినస్వామి, ఈవో సదయ్య, సభ్యులు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. కల్యాణాన్ని వేదపండితులు దూపం వీరభద్రయ్య, మఠం భవానీప్రసాద్, పంచాక్షరి, అభిషేక్‌లతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్చక బృందం నిర్వహించింది.

కత్తరశాల మల్లన్నకు పట్నాలు, బోనాలు

కనగర్తిలోని కత్తరశాల మల్లన్న ఆలయంలో స్వామివారికి భక్తులు పట్నాలు, బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో యాదవులు తరలివచ్చారు. ఎమ్మెల్యే విజయరమణారావు, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష పాల్గొని పూజలు చేశారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ బొడ్డుల లక్ష్మణ్

అభివృద్ధి పనులు ప్రారంభం

జూలపల్లి, మార్చి 6 : జూలపల్లిలో అభివృద్ధి పనులకు ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జడ్పీటీసీ బొడ్డుల లక్ష్మణ్ బుధవారం భూమి పూజ చేశారు. కొండపోశమ్మ ఆలయం వద్ద చేతి పంపు, హుస్సేనిమియా వాగు వద్ద గల శ్మశాన వాటిక ఆవరణలో స్నానపు గదుల నిర్మాణ పనులను ప్రారంభించారు. కాగా ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నుంచి రూ. 20 లక్షల నిధులు మంజూరు చేయగా, అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. వీటితో ఇక్కడ ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండలాధ్యక్షుడు దండె వెంకటేశం, మాజీ సర్పంచులు దారబోయిన నరసింహం, పొట్టాల మల్లేశం, ఎంపీడీవో పద్మజ, ఏఈ సువిశాల, ఏపీవో సదానందం, నాయకులు లోక రవీందర్‌రెడ్డి, లాల్‌మహ్మద్, కూసుకుంట్ల రాంగోపాల్ రెడ్డి, సిరికొండ కొమురయ్య, మెండె రాజయ్య పాల్గొన్నారు.

పెద్దపల్లి : నిరసన దీక్షలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

మంథని : కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్ ఆర్ ఎస్ ఉచితంగా అమలు చేయాలి

● బీఆర్ఎస్ నాయకుల డిమాండ్ ● కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై నిరసన

పెద్దపల్లి, మార్చి6: ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరిని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌కు చెందిన ప్రజా ప్రతినిధులు మాట్లాడారు. ఎలాంటి చార్జీలు లేకుండా ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. 25.43 లక్షల మంది లబ్ధిదారుల నుంచి దాదాపు రూ. 20వేల కోట్లు వసూలు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలపై భారం మోపకుండా ప్రభుత్వమే ఉచితంగా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలన్నారు. జీవో 58, 59 జీవోను కొనసాగించి పేదలకు భరోసాని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీలు బండారు స్రవంతి శ్రీనివాస్, తాని పర్తి స్రవంతి మోహన్‌రావు, నూనేటి సంపత్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మార్క్ లక్ష్మణ్, దేవయ్య, వెంకట్ రెడ్డి, పురం ప్రేమ్ చందర్‌రావు, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోల్‌సిటీ : కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి

మంథని, మార్చి 6: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎగోలపు శంకర్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తగరం శంకర్‌లాల్ డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎల్ఆర్ఎస్‌ను పూర్తిగా ఉచితంగా చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చి నేడు మాట మార్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయడంతో పాటు రైతులకు సరిపడా సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, పోతుపెద్ది కిషన్‌రెడ్డి, కుమార్, ఆరెపల్లి కుమార్,రవీందర్, మంథని లక్ష్మణ్, ఉప్పు శ్రీనివాస్, ఎరుకల రవి, వేముల లక్ష్మయ్య, జంజర్ల శేఖర్, పుట్ట రాములు పాల్గొన్నారు.

'ఖని'లో కదం తొక్కిన గులాబీ దండు

కోల్‌సిటీ, మార్చి 6: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గులాబీ శ్రేణులు కదం తొక్కాయి. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు బైఠాయించారు. ఎల్ఆర్ఎస్ విషయంలో కాంగ్రెస్ మాట మార్చిందని డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు విమర్శించారు. ప్రజలపై ఆర్థిక భారం మోపాలని చూస్తున్నదని మండిపడ్డారు. అనంతరం నగర కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జనగామ కవిత, కృష్ణవేణి, నాయకులు తోకల రమేశ్, అచ్చ వేణు, బొడ్డుపల్లి శ్రీనివాస్,నూతి తిరుపతి, మెతుకు దేవరాజ్, నిజామొద్దీన్, పిల్లి రమేశ్, ఓదెలు, అల్లం రాజన్న, రామన్న, అల్లం ఐలయ్య పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

పెద్దపల్లి, మార్చి6: పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలని, సెక్టార్ అధికారులు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో సెక్టార్ అధికారులకు బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డీసీపీ ఎం చేతన, అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ కేటాయించిన విధులను ఎటువంటి అలసత్వం వహించకుండా సంపూర్ణంగా పూర్తి చేయాలన్నారు. ఏ చిన్న పొరపాటు జరిగిన పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికల పోలింగ్ సమయంలో మాక్ పోల్ నిర్వహణ, సకాలంలో పోలింగ్ ప్రారంభించడం, ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాల నివేదిక సమర్పించడం, పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయడం లాంటి పనులను సెక్టార్ అధికారులు పర్యవేక్షించాలని, పోలింగ్ తర్వాత పోలింగ్ జరిగిన తీరుపై నివేదిక సమర్పించాలన్నారు. సమావేశంలో పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు సీహెచ్. మధు మోహన్, హనుమా నాయక్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత తహసీల్దార్లు, సంభందిత అధికారులు పాల్గొన్నారు.

అవగాహన

రోజువారీ జీవన శైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ పేర్కొన్నారు. జీవన విధానంలో చేసుకోవాల్సిన మార్పులు, తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్లపై కరీంనగర్‌కు చెందిన న్యూట్రిషన్ డాక్టర్ రజిత కలెక్టరేట్‌లో అవగాహన కల్పించారు. ఉద్యోగులు అనవసరపు ఒత్తిడికి గురి కాకుండా విధులు నిర్వహించాలని, అప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. డీఎంహెచ్‌వో కే ప్రమోద్ కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ధర్మారం, మార్చి 6: నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జడ్జి ఎన్ వెంకట్ సచిన్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకారి రాజేశం వాటర్ ప్యూరిఫైడ్ మిషన్ వితరణ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నార అశోక్ రెడ్డి, న్యాయవాదులు బొట్ల లక్ష్మీనర్సయ్య, ఎంపెల్లి ప్రకాశ్, నూనె సత్యనారాయణ, భీమారపు సంపత్, గడ్డం లింగారెడ్డి, బొండ్ల గణేశ్, ఎన్ రజిత పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కోల్‌సిటీ, మార్చి 6: పట్టణ ప్రగతి, సీడీపీ, డీఎంఎఫ్‌టీ, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ శంకుస్థాపన చేయనున్నట్లు మేయర్, కమిషనర్ తెలిపారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఉదయం 11 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు.

వేములవాడకు బల్దియా కార్మికులు

కోల్‌సిటీ, మార్చి 6: మహా శివరాత్రిని పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి పారిశుధ్య సేవలందించేందుకు గానూ రామగుండం నగర పాలక సంస్థలోని పారిశుధ్య విభాగం కార్మికులు తరలివెళ్లారు. 20 మంది కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్ బుధవారం సాయంత్రం బయలుదేరి వెళ్లారు. ఈనెల 10 వరకు ఈ బృందం వేములవాడలో పారిశుధ్య పనులు చేపట్టనుంది. సూపర్‌వైజర్లు రాజబాబు, ముదాం తిరుపతి, ఇన్‌స్పెక్టర్ సునీల్‌కుమార్ పనులు పర్యవేక్షిస్తారు.

సైబర్ నేరాలపై అవగాహన

జ్యోతినగర్, మార్చి 6: సైబర్ క్రైమ్ సీఐ జే కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎన్టీపీసీలోని ట్రినిటీ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాల తీరు, ప్రజలు మోసపోతున్న విధానంపై అవగాహన కల్పించారు. బాధితులు వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ యుగేందర్, ఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మహమ్మద్ తాజొద్దీన్ బాబా, ఉపాధ్యాయులు రాకేశ్, రాణి, అనూష, సంతోశ్, రాజ్‌కుమార్, సైబర్ క్రైమ్ పోలీస్టేషన్ సిబ్బంది వెంకటేశ్, కుమార్, సతీశ్, తదితరులు ఉన్నారు.

సైబర్ సెక్యూరిటీ, సైబర్ హైజిన్‌పై సమీక్ష

గోదావరిఖని, మార్చి 6: సైబర్ సెక్యూరిటీ, సైబర్ హైజిన్‌పై అధికారులు, సిబ్బందితో జీఎం చింతల నారాయణ తన కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సైబర్ సెక్యూరిటీ, సైబర్ హైజిన్ ప్రస్తుతం ప్రతి ఒక్కరి జీవితంలో తెలుసుకోవాల్సిన ముఖ్యవిషయమని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా సుమారు 5 వేలకు పైగా కంప్యూటర్లను వాడుతున్నామని, సుమారు 350 కిలోమీటర్ల కమ్యూనికేషన్ నెట్‌వర్క్ విస్తరించి ఉందన్నారు.సైబర్ సెక్యూరిటీకి సంబంధించి సమస్య తలెత్తకుండా ఐటీ డిపార్ట్‌మెంట్ ఎప్పటికప్పుడు పని చేస్తుందన్నారు. కంపెనీలో సైబర్ సెక్యూరిటీ, హైజిన్ అమలు చేయడం ద్వారా కంపెనీ బిజినెస్ పెరుగతుందని, విలువైన సమాచారాన్ని గోప్యంగా ఉంచవచ్చన్నారు. డీజీఎం ఐటీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రామ్మోహన్, పీఎం లక్ష్మీనారాయణ, డీజీఎం ఎం శ్రీనివాస్, ఐటీ మేనేజర్ రాజేశ్, పీఓ శ్రావణ్‌కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

రూ. 10 లక్షల ప్రమాద బీమా చెక్కు పంపిణీ

పాలకుర్తి, మార్చి 6: బసంత్‌నగర్ పోస్టాఫీస్‌లో బుధవారం రూ.10లక్షల ప్రమాద బీమా చెక్కును జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ పీ ప్రభాకర్, బీమాదారుడి కుటుంబానికి అందజేశారు. కన్నాల బీసీ కాలనీకి చెందిన మందల సంపత్‌రెడ్డి పోస్టాఫీస్‌లో రూ.399 ప్రమాద బీమా ప్రీమియం చెల్లించాడు. ఇటీవల సంపత్‌రెడ్డి ప్రమాదవశాత్తు చనిపోయాడు. అతని భార్య లావణ్యకు రూ.10లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో కేశోరాం హెచ్ఆర్ మేనేజర్ కర్ణకంటి సదానందం, పోస్టల్ అధికారులు సునీల్, శ్రీనాథ్‌రెడ్డి, మోహన్, నరేశ్, అజార్, భాస్కర్, శ్రీనివాస్, ఓదెలు, సతీశ్, పొచయ్య, రవీందర్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

రామగిరి, మార్చి 6: జేఎన్‌టీయూ యూనివర్సిటీ పరిధిలోని బీ జోన్ స్థాయి క్రికెట్ పోటీల బ్రోచర్‌ను బుధవారం మంథని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి విడుదల చేశారు. రామగుండం రీజియన్‌కు చెందిన క్రికెట్ ఆడే సింగరేణి అధికారులు, కళాశాలకు చెందిన అలుమిని క్రికెటర్స్ ఆర్థిక సాయంతో మార్చి 19నుంచి లీగ్ కం నాకౌట్ పద్ధతిలో జరిగే టోర్నమెంట్‌లో ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన ఇంజనీరింగ్ కళాశాలల టీంలు పాల్గొంటున్నాయి. హెచ్‌వోడీలు దుర్గారావు, మూర్తి, సూపరింటెండెంట్ రవికుమార్, పీడీ లు కృష్ణారెడ్డి, సునీల్, క్రికెటర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All
CHANGE OF NAME
★I Adlagatla Ajay Kumar, S/o. Nadipi Rajam, H.No. 3-89/2, Mohan Raopet (Village), Korutla (Mdl) Jagithyal (Dist), Pin: 505453, Telangana (State) changed my name as ADLAGATTA RAJESHAM S/O. ADLAGATTA NADIPI RAJAM.
TTK-000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ముత్తారం, ఓడేడ్ మెయిన్‌రోడ్‌లో ముత్తారం వద్ద నిలిచిన వాహనాలు

మళ్లీ రోడ్డుపైనే ఇసుక లారీలు

ట్రాఫిక్‌తో బస్ రాకపోవడంతో ముత్తారం నుంచి ఓడేడ్‌కు నడిచి వెళ్తున్న విద్యార్థులు

- తీరుమారని టీఎస్ఎండీసీ అధికారులు
- పెద్దసంఖ్యలో ఆన్‌లైన్ క్వాంటీటీ
- ముత్తారం, ఓడేడ్ ప్రధాన రహదారిలో ట్రాఫిక్ జాం
- స్కూళ్లకు వెళ్లలేక వెనుదిరిగిన విద్యార్థులు

ముత్తారం, మార్చి 6: మేమింతే..మారమంతే అన్నట్లున్నది టీఎస్ఎండీసీ అధికారుల వ్యవహారం. పెద్దసంఖ్యలో ఆన్‌లైన్ క్వాంటీటీ ఇవ్వడంతో ఇసుక వాహనాలు రోడ్డుపైనే వాహనాలు నిలిచిపోతున్నాయి. వారం కిందట ఈ సమస్యపై 'నమస్తేతెలంగాణ'లో 'రోడ్డుపైనే ఇసుక వాహనాలు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు ఓడేడ్, ముత్తారం రీచ్‌ల నుంచి ఆన్‌లైన్ క్వాంటీటీ తగ్గించడంతో ట్రాఫిక్ సమస్యలు దూరమయ్యాయి. అయితే వారం తర్వాత బుధవారం మళ్లీ ఓడేడ్, ముత్తారం ప్రధాన రహదారిపై ఇసుక లారీలు నిలిచిపోయాయి. దీంతోఈ మార్గంలో ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. స్కూళ్లకు వెళ్తున్న విద్యార్థుల్లో కొందరూ వెనుదిరిగి వెళ్లిపోయారు. మరికొందరూ కిలోమీటర్లు నడిచి పాఠశాలలకు చేరుకున్నారు. ఈ సమస్యపై రీచ్‌ల నిర్వాహకులు టీఎస్ఎండీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రయాణికులు పెద్దపల్లి టీఎస్ఎండీసీ పీవో రాంప్రసాద్ కు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. కాగా విషయం తెలుసుకున్న ముత్తారం ఎస్ఐ మధుసూధన్ రావు, సిబ్బంది అశోక్, సంతోష్ అక్కడికి చేరుకొని అతికష్టం మీద ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

బాలసదన్ భవనానికి నిర్మాణానికి శంకుస్థాపన

సుల్తానాబాద్, మార్చి 3 : అనాథ బాలికల కోసం సుల్తానాబాద్ పట్టణంలో రూ. 1.35 కోట్లతో బాలసదన్ భవన నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్‌లోని మార్కండేయ కాలనీలో బాలసదన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనాథ బాలికలకు బాలసదన్‌ను అండగా నిలుస్తుందన్నారు. ఉచిత విద్య, వసతి భోజన సౌకర్యాలు కల్పిస్తారన్నారు. అక్కడే నిరూపయోగంగా ఉన్న ఐసీడీఎస్ భవనాన్ని వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీలు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, జడ్పీటీసీ మినుపాల స్వరూపప్రకాష్‌రావు, వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమతాకృష్ణ, సిడిపివో కవిత, సూపర్‌వైజర్ రాజేశ్వరి, కౌన్సిలర్లు చింతల సునీతరాజు, దున్నపోతుల రాజయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సాయిరి మహేందర్, ముస్త్యాల రవీందర్, అంతటి అన్నయ్యగౌడ్, చిలుక సతీశ్, వేగోళం అబ్బయ్యగౌడ్, అమిరిశెట్టి రాజలింగం, అమిరిశెట్టి తిరుపతి, ఉట్ల ప్రశాంత్, చిలుక రాజేశం, రఫీక్, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులున్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

సుల్తానాబాద్‌రూరల్,మార్చి 6: రైతు నేస్తం కార్యక్రమాన్ని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. కాట్నపల్లి రైతు వేదికలో వర్చువల్ విధానంలో ఏర్పాటు చేసిన రైతునేస్తం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీఏవో ఆదిరెడ్డి, జడ్పీటీసీలు మినుపాల స్వరూపరాణి, వంగల తిరుపతి రెడ్డి, కాట్న పల్లి ఎంపీటీసీ పొన్నాల అనిత, వ్యవసాయ శాక ఏవోలు, ఏఈవోలు, సంబంధిత అధికారులు, రైతులు ఉన్నారు.

పెద్దపల్లి: వేడుకల్లో మహిళలతో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

సమానత్వం ఇంటి నుంచే ప్రారంభం కావాలి

పెద్దపల్లి, మార్చి6: మహిళా సమానత్వం ఇంటి నుంచే ప్రారంభం కావాలని, ఇంట్లో కొడుకుతో సమానంగా కూతురును చూసినప్పుడే సాధికారత సాధ్యమవుతుందని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో పదో వార్డు కౌన్సిలర్ గాదె మాధవి ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అన్ని రంగాలలో మహిళలు వృద్ధిలోకి వచ్చినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు , మహిళలు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత...

టీఎన్జీవోల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లోని విజేతలకు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ బహుమతలు అందజేశారు. విజేతలతో పాటు టీఎన్జీవోలను అదనపు కలెక్టర్ అభినందించారు.

నేడు వేడుకలు..

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూ శంకర్, ఉపాధ్యక్షురాలు అనిత, కోశాధికారి శ్రీనివాస్, సందీప్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సురేశ్, కొమురయ్య, స్వప్న, ప్రవీణ్ పాల్గొన్నారు.

మంథని, మార్చి6: మహిళలు ఆర్థికంగా రాణించినప్పుడే సమాజం బాగుపడుతుందని నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్ జయప్రకాశ్ అన్నారు. నాబార్డ్ సౌజన్యంతో మంథనిలోని మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. లాయర్ షబానా, డాక్టర్ స్రవంతి, ఏపీఎం ఎం పద్మను సన్మానించారు. వెలుగు రేఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రజిత, జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్, రాజు పాల్గొన్నారు.

కోల్‌సిటీ, మార్చి 6: గోదావరిఖని ఆర్‌సీవోఏ క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్స వం, స్వీప్ కార్యక్రమాలు సంయుక్తంగా నిర్వహించారు. మహిళలకు రంగోలి, మెహందీ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, మెప్మా డీసీఎం రజినీ, వివిధ శాఖల అధికారులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఆర్‌పీలు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖనిలో బుధవారం పెద్ద ఎత్తున ముందస్తు వేడుకలు నిర్వహించారు. ప్రధాని మోడీ నారీ శక్తివందన్ ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మహిళలకు పలు పోటీలు నిర్వహించారు.

ఆర్టీసీ డిపోలో..

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 6: గోదావరిఖని ఆర్టీసీ డిపోలో ముందస్తుగా మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. బెస్ట్ ఈపీకే అవార్డులో కే స్వరూపరాణి, పద్మావతి గౌడ్, లక్ష్మీలకు ప్రశంసాపత్రాలు, నగదు ప్రోత్సాహకాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీవాణి, డిపో మేనేజర్ ఎం నాగభూషణం, ట్రాఫిక్, మెకానికల్ అసిస్టెంట్ మేనేజర్లు సంధ్యారాణి, ఎస్‌టీఐ అమృత, హెడ్‌కానిస్టేబుల్ వలీ మొహమ్మద్, ఈడబ్ల్యూబీ మెంబర్స్ ఇంద్రాదేవి, టీకే స్వామి, కండక్టర